క్లుప్తంగా

డిప్యూటీ సీఎంను కలిసిన ఏఎంసీ చైర్మన్



దీప్యూటీ సీఎం నారాయణ స్వామిని కలిసిన జనార్ధన్‌రెడ్డి తదితరులు

నాయుడుపేట టౌన్ : డిప్యూటీ సీఎం కే నారాయణస్వామిని గురువారం స్థానిక ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి పుత్తూరులోని డిప్యూటీ సీఎం నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. నాయుడుపేట ఏఎంసీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్థానిక ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం, దుస్తుల పంపిణీ



గూడూరు రూరల్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు, పరిసర ప్రాంతాల్లోని ఎయిడ్స్ బాధిత చిన్నారులకు గురువారం మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు పౌష్టికాహారం, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం భోజనం పెట్టారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాహుల్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ మౌలాలి, వైవైఆర్‌జీ కేర్ సభ్యులు సుభాషిణి, మంజుల, ఇందిర, అసోసియేషన్ సభ్యులు కలీమ్, రమేష్, హరి, విష్ణు, మణిదర్, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ వీధి దీపాల ఏర్పాటు



సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్న సర్పంచ్

చిల్లకూరు : తీర ప్రాంతంలోని తమ్మినపట్నం, లింగవరం, వరగలి, మోమిడి, మన్నేగుంట గ్రామాల్లో గురువారం జిందాల్ (సింహపురి) విద్యుత్ పరిశ్రమ ప్రతినిధులు సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. తొలి విడతగా ప్రతి పంచాయతీలో 8 సోలార్ వీధి దీపాలను వేసేలా చర్యలు చేపట్టారు. తమ్మినపట్నంలో సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు కే శ్రీనివాసరావు, కే స్వర్ణలతారావు, విల్సన్, సూరేన్‌పుట్టి, మ్యాథ్యూ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు హక్కులు తెలుసుకోవాలి



మాట్లాడుతున్న సీడీపీవో మహబూబి

చిల్లకూరు : మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో మహబూబి తెలిపారు. స్థానిక శంకర గిరిజన కాలనీలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను అడ్డుకునేలా రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. గిరిజనులు చదువుపై దృష్టి పెట్టాలని, అందుకు స్థానికంగా ఉండే అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఏఎస్‌ఐ నారపరెడ్డి, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు వాకాటి ప్రభాకర్, వార్డు ఇన్‌చార్జి కొట్టు అశోక్, ఆర్‌ఐ రమ్యస్వాతి, వీఆర్‌వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి

గూడూరు రూరల్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి సీఎస్ సాగర్ డిమాండ్ చేశారు. గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం పీడీఎస్‌యూ నెల్లూరు జిల్లా మహాసభ నిర్వహించారు. ముందుగా రైల్వే స్టేషన్ నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు మారినా నిరుద్యోగ సమస్య తీరడం లేదన్నారు. విద్యార్థులు తమ సమస్యల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్, గూడూరు డివిజన్ ఇన్‌చార్జి చరణ్, జిల్లా కమిటీ సభ్యులు షారూఖ్, ఆశిర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 11.085 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.085 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 605 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్టు పేర్కొన్నారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 235 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ పాలన కోసం జగనన్న రావాలి



పెళ్లకూరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ ప్రిస్కిల్లా

పెళ్లకూరు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా తెలిపారు. కానూరు గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో సుస్థిర పరిపాలన కావాలంటే మళ్లీ సీఎంగా జగనన్న రావాలన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, వైస్ ఎంపీపీ శోభారాణి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కట్టా బాలసుబ్రమణ్యం, నాయకులు అశోక్, ఆనంద్, వెంకమరాజు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

వాకాడు: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నిడిగుర్తి గ్రామ సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపీనాథ్, సర్పంచి నాగరాజు, నాయకులు అజిత్‌రెడ్డి, వెంకటరత్నం, సుబ్బారెడ్డి, నల్లపరెడ్డి, మధురెడ్డి, కోటిరెడ్డి, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల అభ్యున్నతి

నాయుడుపేట టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని, ఆయనను మరోసారి సీఎంను చేసుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని సచివాలయ జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్ కోరారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని శంకరపురం, తుమ్మూరు సచివాలయాల్లో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పి.చంద్రారెడ్డి, సి.వెంకటేశ్వర్లు, డి.రవి, సీహెచ్.చెంగయ్య తదితరులు పాల్గొన్నారు..



వాకాడు: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



దక్కిలి: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

చిల్లకూరు : సంక్షేమ రథ సారథి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య పిలుపునిచ్చారు. మండలంలోని తొణుకుమాల గ్రామ సచివాలయం వద్ద గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, జేసీఎస్ కన్వీనర్ వెదనప్తి మనోజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు భాస్కర్, భరత్‌కుమార్, ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి నాగూరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనన్న అవసరం ఎంతో ఉంది

వెంకటగిరి రూరల్ : రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ఎంతో అవసరమని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని పారవోలు గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, సర్పంచ్ నెల్లూరు అమ్ములు, నేతలు సదారెడ్డి, రత్నయ్య, మధురెడ్డి, బుజ్జయ్య, బాలకృష్ణారెడ్డి, శివయ్య, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దక్కిలి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని వెలికల్లు సచివాలయం వద్ద గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు డీపీ యాదవ్, వెంకటరమణ, నాయుకులు బొల్లంపల్లి కృష్ణ, నాగభూషణంరెడ్డి, రవి, వెంకటాద్రి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

బాలాయపల్లి (దక్కిలి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి కోరారు. వారు గురువారం ఊట్లపల్లి సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రంగనాథం, ఊట్లపల్లి, చిలమనూరు సర్పంచులు బాబు, సురేష్‌రెడ్డి, హఫీజ్, గౌస్, మల్లికార్జున, వెంకటపతి, నూరేళ్ల పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ పాలన

రాపూరు: పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని జోరేపల్లి సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, లక్ష్మయ్య, శివ, వెంకటకృష్ణయ్య, అనీల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, శ్రీనివాసులు, రామిరెడ్డి, సంజీవరెడ్డి, ఎంపీడీవో అప్పాజి పాల్గొన్నారు.



వెంకటగిరి: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

వెంకటగిరి(సైదాపురం) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని 17వ వార్డు సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, విబ్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్ నారి శేఖర్, కందాటి కళ్యాణి, ధనిరాయల రాధ, ఆరి శంకరయ్య, ఎంఏ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



చిల్లకూరు : తొణుకుమాలలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నేతలు



వెంకటగిరి రూరల్: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి



బాలాయపల్లి : ఊట్లపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



రాపూరు-జోరేపల్లిలో వలంటీర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి

తుపానుతో అప్రమత్తంగా ఉండండి

దొరవారిసత్రం : తుపాను ప్రభావంతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి ఆదేశించారు. ఆయన గురువారం మండల, పంచాయతీ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి వర్షా లు కురుస్తాయని ఉన్నతాధికారులు తెలిపినట్టు పే ర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల్లోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా హౌసింగ్ మేళా

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ అధికారులు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడూ ఇల్లు నిర్మించుకునేలా క్షేత్ర స్థాయిలో సచివాలయం సిబ్బంది కృషి చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, ఏఈ మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయండి

ఓజిలి: తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని తహసీల్దార్ శివరామసుబ్బయ్య సూచించారు. ఆయన గురువారం అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 4 నుంచి 7వ తేదీ వరకు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొందని, అధికారులు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు చెరువుల్లోకి అధికంగా నీరు చేరితే కట్టల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పున్నేపల్లి, మానపమాల గ్రామాల వద్ద మామిడి కాలువ పొంగిపొర్లుతున్న నేపథ్యంలో తలారులతో గస్తీ నిర్వహించాలని తెలిపారు. అనంతరం రాజుపాళెం గ్రామానికి చెందిన రైతులకు అసైన్‌మెంట్ కమిటీలో మంజూరైన భూమి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్, డీటీ సాయి ప్రియాంక, ఈవోపీఆర్డీ మోహన్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, ఆర్‌ఐ విజయ్‌కుమార్, మండల మాజీ కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దొరవారిసత్రం: సమావేశంలో పాల్గొన్న అధికారులు

నిబంధనల మేరకే తవ్వకాలు

చిల్లకూరు : సిలికా మైన్‌లో ప్రభుత్వ నిబంధనల మేరకే తవ్వకాలు చేపట్టాలని సిలికా గనుల నిర్వాహకులను తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ ఆదేశించారు. మండలంలోని తూర్పుకనుపూరు పంచాయతీ ఈదుల వారిపాళెంలో గురువారం విగ్నేష్ మైన్స్ అండ్ మినరల్ పేరుతో సిలికా తవ్వకాలకు అనుమతులు కోరుతూ ప్రజల అభిప్రాయాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ సిలికా తవ్వకాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లికార్జున్ మాట్లాడుతూ సిలికా తవ్వి తరలించే సమయంలో రోడ్డుపై దుమ్ముధూళి పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీప గ్రామాల ప్రజలకు జీవనోపాధి కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి నరేంద్రబాబు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌వో పెంచలకిషోర్

సమస్యల పరిష్కారంలో అలసత్వంపై ఆగ్రహం

వెంకటగిరిరూరల్/ సైదాపురం : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్ పర్సన్ నక్కా భానుప్రియ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు వార్డుల్లోని శానిటరీ సెక్రటరీలు, స్వీపర్ల పనితీరు బాగోలేదని, చర్యలు తీసుకోవాలని కోరినా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అనధికార లేఅవుట్‌లు వెలుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే పనులపై దృష్టి సారించాలని హితవుపలికారు. సొంత నిధులతో బోర్లు వేయించామని, బిల్లులు చేయడంలో కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో పుట్టగొడుగుల్లా ఏర్పాటుచేస్తున్న వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత కుటుంబ సభ్యులకు పరామర్శ



చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని రాజగోపాలపురం వీధిలో నివాసం ఉంటున్న వైఎస్సార్ సీపీ నాయకుడు ఎం.చంద్రారెడ్డి(70) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం గ్రామానికి చేరుకున్నారు. చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. చంద్రారెడ్డి భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, పి.చంద్రారెడ్డి, పి.బాబురెడ్డి, పి.హరినాథ్‌రెడ్డి, డి.రవి, కె.భావన్ తదితరులు పాల్గొన్నారు.

సిలికా మైన్ కేటాయింపుపై ప్రజాభిప్రాయ సేకరణ

కోట: మండలంలోని కర్లపూడి రెవెన్యూ సర్వే నంబర్ 108లోని 3.68 హెక్టార్లలో శ్రీరంగస్వామి కుమరేసన్ సంస్థకు సిలికా మైన్ కేటాయింపులపై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. డీఆర్‌వో పెంచలకిషోర్ మాట్లాడుతూ సిలికా శ్యాండ్ తవ్వకాలు జరపనున్న శ్రీరంగస్వామి కుమరేసన్ సంస్థ గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సిలికా తవ్వకాలు చేపడుతుందన్నారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో భవాని పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

కోట: రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో భవాని తెలిపారు. తిమ్మనాయుడుపాళెం గిరిజన కాలనీలో గురువారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు ప్రాథమిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. తహసీల్దార్ పద్మావతి, ఎస్‌ఐ పుల్లారావు, ఎంఈవో మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

గురజాడకు ఘన నివాళి

సూళ్లూరుపేట: కన్యాశుల్కం లాంటి రచనలతో సమాజంలో మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్యవంతులను చేసిన వ్యక్తి గురజాడ అప్పారావు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌ఎల్‌బీ శర్మ తెలిపారు. కళాశాలలో గురువారం గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న పిల్లలను వృద్ధులకు ఇచ్చి పెళ్లి చేయడమనే సాంఘిక దురాచారంపై కన్యాశుల్కం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ పుత్తడి బొమ్మ పూర్ణమ్మ నాటకాలను ప్రజలను మేల్కొలిపారని తెలిపారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

ఓటు వజ్రాయుధం

సైదాపురం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు తెలిపారు. ఆయన గురువారం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశమయ్యారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో డిసెంబర్2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నామని, బీఎల్వోలు అందుబాటులో ఉండాలన్నారు.

దుర్గామల్లేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

నాయుడుపేట టౌన్: తిమ్మాజి కండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన దుర్గామల్లేశ్వరి దేవి ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శివలింగానికి అన్నాభిషేకం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని పిళ్లారిగుడి వీధిలో గురువారం మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పిళ్లారిగుడి సమీపంలో నివాసం ఉంటున్న నాగమణి గురువారం ఉదయం ఇంటి ముందున్న చెట్టు వద్ద పూలు కోసుకుంటోంది. గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుంచి మెడలో ఉన్న రెండు సవర్ల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. స్థానికులు చుట్టుపక్కల గాలించినా ఆగంతకుడి ఆచూకీ లేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట తప్పని సీఎం జగన్



పేదలకు భూమి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ, డీఆర్‌వో

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు
- పేదలకు భూమి పట్టాల పంపిణీ

గూడూరు రూరల్ : ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట తప్పని, మడమ తిప్పని ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే వవరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని డీఎస్‌ఆర్ కమ్యూనిటీ హాలులో గురువారం గూడూరు నియోజకవర్గంలోని పేదలకు వ్యవసాయ భూమి హక్కు పట్టాల పంపిణీ చేశారు. ఇందులో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భూ సర్వే, రీసర్వే, చుక్కల భూములకు విముక్తి, నిరుపేద రైతుల ఆధీనంలోని భూములకు పట్టాల మంజూరుచేస్తూ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తొలి విడతలో గూడూరు నియోజకవర్గంలో 535 మందికి 346 ఎకరాల భూమికి అసైన్‌మెంట్ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వాకాడు మండలంలో 215, చిల్లకూరులో 153, చిట్టమూరులో 130, గూడూరులో 4, కోటలో 33 మంది పేదలకు పట్టాలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. గతంలో పనిచేసిన అనేక మంది ముఖ్యమంత్రులు పేదల పట్ల ఇంతటి ఔదార్యం చూపించలేదన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పేదల గురించి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే 2024లో మళ్లీ జగన్‌ను ఆదరించాలని కోరారు.




పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు

ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. రెండో విడతలో గూడూరు నియోజకవర్గం నుంచి 2500 ఎకరాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో పెంచలకిషోర్, ఆర్డీవో ఎం.కిరణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కోడూరు మీరారెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, జెడ్పీటీసీలు యామిని, రౌతు రామకృష్ణ, వెంకటయ్య, మన్నెం శీనయ్య, సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు యల్లా శ్రీనివాసులురెడ్డి, మొబీన్‌బాషా, కృష్ణయ్య, రమణయ్య, మహేంద్ర యాదవ్, రమేష్ యాదవ్, పిచ్చయ్యనాయుడు, డీవీఎంసీ సభ్యులు కూరపాటి రవీంద్రబాబు, వాకాటి ప్రభాకర్, అన్ని మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు

నాయుడుపేట టౌన్ : చంద్రబాబు అధికారంలో ఉండగా ముస్లిం మైనారిటీల గురించి ఏనాడూ పట్టించుకోలేదని, ఇప్పుడు ఆయన ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మొద్దని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ తెలిపారు. స్థానిక నూర్, బిలాల్ మసీదుల వద్ద గురువారం సాయంత్రం వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ షరీఫ్, ముస్లిం మత పెద్దలతో కలిసి హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు మైనారిటీల సంక్షేమం కోసం 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, జగన్ ప్రభుత్వం 22 వేల ఖర్చు చేసిందని వివరించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నిజాం, సుభాన్, ఖాదర్ బాష, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..


నిరంతరం జీవన పోరాటం



కల్వర్టు నుంచి వల విసురుతున్న గిరిజన జాలర్లు

సూళ్లూరుపేట: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు ప్రవహించి పులికాట్ సరస్సుకు నీరు చేరుతోంది. దీంతో పులికాట్ సరస్సు వెంబడి తడ మండలం నుంచి చిట్టమూరు మండలం వరకు వున్న సుమారు అయిదారు వేల గిరిజన కుటుంబాలకు చెందిన జాలర్లు చేపల వేటకు సిద్ధమయ్యారు. తాము సొంతంగా అల్లుకున్న విసురుడు వలలతో సూళ్లూరుపేట–శ్రీహరికోట రోడ్డు మార్గంలో వున్న చిన్న బ్రిడ్జిలపై నిలబడి చేపలు పడుతున్నారు.

సైదాపురంలో జడివాన



సైదాపురంలో కురుస్తున్న వర్షం

సైదాపురం: మండలంలో వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి చెరువుల్లోకి నీరు చేరుతోంది. కైవల్యానది ప్రవహిస్తోంది. వర్షానికి సైదాపురం–పొదలకూరు రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.